02T

# S.S.C. PUBLIC EXAMINATIONS, MARCH-2013

FIRST LANGUAGE : TELUGU PAPER -II

**PRINCIPLES OF VALUATION**

## ప్రథమ భాష : తెలుగు పేపరు – II

సాధారణ సూచనలు:-

1. అసిస్టెంట్ ఎగ్జామినర్స్, తప్పులను అండర్‌లైన్ చేసి చూపవలెను.
2. కరెక్ట్ అన్సర్‌ను (✓)తో, కానిచో (×)తో చూపవలెను.
3. తప్పునకు 1/8 చొప్పున ఒక్కొక్క అన్సర్‌కు 1/2 మార్కు కంటె ఎక్కువ తగ్గించరాదు.
4. ఒకే విధమైన తప్పులను ఒక తప్పుగానే లెక్కలోకి తీసుకొనవలెను.
5. అసంగతము, అప్రస్తుతము, అధికము (**Extra**) అయిన అన్సర్స్ దగ్గర ఆ యా పదములను వ్రాయవలెను.
6. అధికము (**Extra**) గా వ్రాసిన అన్సర్స్‌ను గూడా పరిశీలించి, మార్కులను వేసి, ఎక్కువగా మార్కులను పొందిన వానిని కౌంటింగ్ లోనికి తీసుకొని, మిగిలిన వాటికి "అధికము" (**Extra**) అని వ్రాయవలెను.
7. కరెక్ట్‌కాని అన్సర్స్‌ను కొట్టివేసి మార్జిన్‌లో '**O**' (సున్న) లేదా (**Zero**) అని వ్రాయవలెను.
8. 1/4, 3/4 వంటి మార్కుల నీయరాదు.
9. పాయింట్స్‌ను బట్టి తగురీతిగా మార్కుల నీయవలెను.
10. పేజీవారీ, ప్రశ్నవారీ మార్కులను ఫస్ట్ పేజీపై వ్రాసి, సమానతను పరిశీలించి, రౌండ్ ఫిగర్ చేసి అక్షరములలో(**in words**)వ్రాయవలెను.
11. పేజీవారీ మార్కులను కుండలీకరించవలెను. లేనిచో "**NIL**" అని వ్రాయవలెను.
12. విద్యార్థి స్థాయినిబట్టి ఆన్సర్‌కు మార్కులు వేయవలెను.
13. ఉత్తీర్ణత (**Pass**)కు దగ్గరగా నున్న విద్యార్థి అన్సర్ షీట్‌ను మరొకమారు చెక్ చేసి విద్యార్థికి న్యాయము (**Justice**) జరుగునట్లు చూడవలెను.

*****

## Part-A

## మొదటి భాగము

సూచన : (1-10) ప్రశ్నలకు క్రింద ఇచ్చిన అంశముల వంటివేవి వ్రాసినను అంశమునకు ఒక్కొక్క మార్కు చొప్పున నివ్వవలెను.

అ. 1-2 ఏదేని ఒక ప్రశ్నకు 10 వాక్యాలకు మించకుండా సమాధానం 5 మా

1. పార్వతీశం రైలు ప్రయాణంలో ఒక హాస్యస్ఫోరక సన్నివేశాన్ని వివరించండి.

   1. రైలు ఆగీ ఆగడంతోనే పార్వతీశం తన సామానులన్నీ నెత్తిన బెట్టుకొని ఎదురుగా ఉన్న పెట్టెలోనికి ఎక్కుట.
   2. రైలు హఠాత్తుగా కదలడంతో వెనక బల్లపై కూర్చున్న ఆడమనిషి ఒళ్ళో పడి, ఆవిడ ముందుకు గెంటగా చుట్ట కాల్చుకుంటున్న కాపుపై పడుట.
   3. కాపు తోసివేయగా ఎదురుగా ఉన్న చంటిపిల్లపై పడబోయి తప్పుకొని తల్లిపై బడుట.
   4. ఆవిడ కూడా తోసివేయబోగా ఆమె మెడను గట్టిగా పట్టుకొనుట.
   5. రైలులో వాళ్ళంతా నవ్వి నవ్వి పార్వతీశానికి కూర్చోడానికి చోటిచ్చుట.

(లేదా)

   1. పార్వతీశానికి రైలులో లఘుశంక ఎలా తీర్చుకోవాలో తెలియకపోవుట.
   2. గొలుసు లాగుదామనుకొని జరిమానా మాట జ్ఞాపకానికిరాగానే ఆ ప్రయత్నం విరమించుకొనుట.
   3. గార్డును రైలును ఆపమని కేకవేసినా ఫలితము లేకపోవుట.
   4. రైలులో కూర్చున్న పెద్దమనిషిని సలహా అడుగుట.
   5. రైలులోగల సదుపాయాలను వివరించి గది చూపించుట.

2. పార్వతీశం కుటుంబ పరిస్థితులు ఎలాంటివి?

1. పార్వతీశం కుటుంబానిది నర్సాపురం దగ్గర మొగలితుర్రు అనే చిన్న గ్రామం.
2. అతనిది మధ్యతరగతి కుటుంబం.
3. తండ్రి వ్యవసాయదారుడు; అనాగరికుడు; నిరక్షరాస్యుడు.
4. అతని కుటుంబంలో పరస్పర ప్రేమానురాగాలకు కొరత లేదు.
5. ఇంగ్లాండులాంటి దేశాలకు వెళ్ళి చదువుకొనడం అంటే ఇష్టపడని కుటుంబం అతనిది.

ఆ. 3-4 ఏదేని ఒక పాత్ర స్వభావాన్ని గూర్చి 6 వాక్యాలకు మించకుండా సమాధానం 3 మా

3. కుంభకోణం పెద్దమనిషి

1. చక్కని సాంప్రదాయం, మంచి మనస్సు గలవాడు.
2. మాట సాయం చేసే స్వభావం గలవాడు.
3. పార్వతీశానికి థామస్ కుక్ అండ్ సన్ కంపెనీకి వెళ్ళే మార్గాన్ని చెప్పి, 'అక్కడికి వెళితే అన్ని విషయాలు తెలుస్తాయి' అని చెప్పినట్టివాడు.

4. చెన్నపట్నం స్టేషనులో పార్వతీశాన్ని ఆహ్వానించిన బండివాళ్ళు.

1. తమ బండిలోనే ఎక్కమని వెంటబడువారు.
2. తామే నమ్మకమైన వారమని ఎవరికి వారు పలుకువారు.
3. కష్టాలు చెప్పుకొని డబ్బు అదనంగా అడుగువారు. ఇవ్వకుంటే దూషించువారు.

ఇ. 5-6 ఏదేని ఒక సన్నివేశం ద్వారా గ్రహించినదేమిటో 6 వాక్యములకు మించకుండా సమాధానం 3 మా

5. పార్వతీశం తన సామాను అలారం గొలుసుకు కట్టడం ద్వారా మీరు ఏమి గ్రహించారు?

1. గొలుసుకు సామానును కట్టితే రైలు ఆగిపోతుందనే విషయం తెలియనివాడనీ
2. అందుకు జరిమానా చెల్లించాల్సి వస్తుందని గ్రహించలేకపోయాడనీ
3. తన తప్పును క్షమించమని ప్రాధేయపడాల్సివస్తుందని ఊహించలేక పోయాడనీ

6. నిడదవోలులో పార్వతీశం టిక్కెట్టు కొన్న విధానాన్ని బట్టి మీరు ఏమి గ్రహించారు?

1. ఇది వరకెన్నడూ రైలు ప్రయాణం చేసిన వాడు కాడనీ
2. తండ్రికి చెప్పకుండా బయలు దేరినందున తన గుట్టు బయటపడుతుందేమోనని భయపడ్డాడనీ
3. అమాయకుడనీ, బొత్తిగా లోకజ్ఞానం లేనివాడనీ

## రెండవ భాగము

అ. 7-8 ఏదేని ఒక సన్నివేశానికి 6 వాక్యాలకు మించకుండా సమాధానం 3 మా

గమనిక: ప్రత్యక్ష భాగస్వామి అయి విద్యార్థి ఊహించి అనుకూలముగా, ప్రతికూలముగా లేదా తటస్థముగా ఏవిధముగా వ్రాసినను మార్కులను ఇవ్వవలెను.

7. వైట్ వే లెయిడ్ షాపులో పార్వతీశానికి టోపీలమ్మిన దొరసాని స్థానంలో మీరుంటే ఏమి చేసేవారు?

8. క్షౌరశాలలో పార్వతీశం స్థానంలో మీరుంటే ఏమి చేసేవారు?

ఆ. 9-10 ఏదేని ఒక సంఘటనపై 6 వాక్యాలకు మించకుండా పూరించడం 3 మా

9. పార్వతీశం లఘుశంకకు వెళ్ళవలసి వచ్చింది..................... గది చూపించాడు.

1. ఒకమారు రైలు ఆగితే బాగుండును. దిగి వెళ్ళి రావచ్చును అని అనుకున్నాడు.
2. జరిమానా మాట గుర్తుకు వచ్చి రైలు ఆపడానికి గొలుసు లాగలేక పోయాడు.
3. అక్కడ కూర్చున్న పెద్దమనిషికి తన బాధ చెప్పగా, అక్కడ వున్న గది చూపించి అందులోకి వెళ్ళవచ్చునన్నాడు.

10. ఎక్కడెక్కడ దెబ్బలు తగిలినవో తరువాత చూసుకోవచ్చని పార్వతీశం రైలెక్కాడు. సామాను పెట్టుకుంటున్నాడు..................... .

1. హఠాత్తుగా రైలు కదలడంతో పార్వతీశం వెనుక బల్ల మీద కూర్చున్న ఆడమనిషి ఒళ్ళో పడుట.
2. ఆవిడ నాలుగు తిడుతూ ముందుకు నెట్టగా ఎదురు బల్ల మీద చుట్ట కాల్చుకుంటున్న రైతుమీద పడుట.
3. ఆ చుట్ట పార్వతీశం బుగ్గకు తగిలి చురుక్కుమనగా మొర్రో అనుట.

ఇ. 11-13 ఏదేని ఒక అంశంపై 15 వాక్యాలకు మించకుండా వ్యాసం 5 మా

ఉపక్రమమునకు 1 మా
విషయ విశ్లేషణమునకు 3 మా
ముగింపునకు 1 మా

11. అవినీతి నిర్మూలన : ఉపోద్ఘాతము
ఆవశ్యకత-లాభనష్టాలు
ముగింపు

12. జాతీయ సమైక్యత : ఉపోద్ఘాతం
సమైక్యత వలన ప్రయోజనాలు
ముగింపు

13. నీకు నచ్చిన జాతీయ నాయకుడు: నాయకుని వివరాలు
నచ్చుటకు గల కారణాలు
అనుసరించదగిన అంశాలు

ఈ. 14-16 ఏదేని ఒక అంశంపై లేఖ 5 మా

గమనిక : లేఖారూపము ననుసరించుట ముఖ్యము.

1. ప్రదేశము మరియు తేదీలకు 1/2 మా
2. సంబోధనకు 1/2 మా
3. విషయమునకు 3 మా
4. దిగువ సంబంధవాచకమునకు 1/2 మా
5. చిరునామాకు 1/2 మా

14. మీ వీధిలో పారిశుద్ధ్యసమస్యలను తెలుపుతూ పురపాలక లేదా మండల ఆరోగ్యశాఖాధికారికి ఒక లేఖ రాయండి.

15. మీ ఇంటిలో జరుపుకొనిన నీకు నచ్చిన పండుగను గూర్చి నీ మిత్రునికి లేఖ రాయండి.

16. నీవు చదివిన మంచి పుస్తకమును వివరిస్తూ నీ సోదరికి లేఖ రాయండి.

ఉ. 17-21 ఏవేని మూడు జాతీయాలను సొంత వాక్యాలలో ప్రయోగించిన 3×1=3 మా

సూచన : అర్థవంతమైన వాక్య ప్రయోగమునకు మార్కు నివ్వవలెను.

17. తండోపతండాలు

18. పట్టరాని దుఃఖం

19. తలదన్ను

20. సతమతం

21. పరాకాష్ఠ

## Part-B

## మొదటి భాగము

అ. సూచన : గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సరియగు సమాధానము ఒక వాక్యము/ పదములో వ్రాసిన 4×1=4 మా

1. పెద్దన వ్రాసిన ప్రబంధం మనుచరిత్రము.
2. ఆముక్తమాల్యదకు గల మరొక పేరు విష్ణుచిత్తీయము.
3. వికటకవి అని తెనాలి రామకృష్ణుడు పేరుగాంచిరి.
4. విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన రాజులలో శ్రీకృష్ణదేవరాయలు అగ్రగణ్యుడు.

ఆ. సూచన : పద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సరియగు సమాధానము ఒక వాక్యము/ పదములో వ్రాసిన 4×1=4 మా

5. తైలం ఇసుక నుండి తీయవచ్చు.
6. మృగతృష్ణలో నీరు త్రావవచ్చు.
7. కుందేటి కొమ్ము సాధించవచ్చు.
8. ఈ పద్యానికి 'మూర్ఖుని మనస్సు' మొ॥ శీర్షికగా రాయవచ్చు.

## రెండవ భాగము

గమనిక : (9-20) ప్రశ్నలకు క్రింద ఇచ్చిన సమాధానములే గాక అనుగుణమైన సమాధానములు ఏవి వ్రాసినను మార్కుల నివ్వవలెను.

అ. ఆధునిక వచనం లోకి మార్చిన

9. ఇక్కడే ఉంటే అగ్నిభయం సందేహించదగింది. 1 మా

10. బేలా! ధనుర్బాణాలను చేతిలో పట్టుకొని నీ దగ్గర నేనున్నాను గదా నీకెందుకు భయం. 1 మా

ఆ. క్రియను మార్చి వ్యతిరేకార్థక వాక్యాలు గా వ్రాసిన

11. అంబటి రాయుడు క్రికెట్ బాగా ఆడలేదు. 1 మా

12. అందరు ఒక్కసారిగా మాట్లాడడంలేదు. 1 మా

ఇ. ప్రత్యక్ష కథనాన్ని పరోక్ష కథనం లోకి మార్చిన

13. తన పుస్తకాలూ కాగితాలూ ఏవనీ ఎవరు తీశారనీ అంబేద్కరు కేకలు వేశాడు. 2మా

ఈ. గీత గీసిన మాటను ప్రధానంగా చేస్తూ వాక్యాన్ని తిరిగి వ్రాసిన

14. ఈ నాటికీ అనుకుంటాను ఆయన చదువుకోని జ్ఞాని అని. 1 మా

ఉ. కర్మణి వాక్యాన్ని కర్తరి వాక్యం గా మార్చిన

15. ఆ పద్యం పూర్తిగాకముందే పై కప్పులో ఇరుక్కున్న తీగను సవరించారు. 1 మా

ఊ. సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యం గా మార్చిన

16. పద్మ గ్రంథాలయమునకు వెళ్ళి పుస్తకము చదివింది. 1 మా

ఋ. సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యం గా మార్చిన

17. నా సైకిలు దొరికింది కానీ దొంగ దొరకలేదు. 1 మా

ఋూ.18-20 ఏవేని రెండు జాతీయాలను వివరిస్తూ వ్రాసిన 2×1=2 మా

18. ఎవరికి వారే యమునా తీరే : ఒకరి గురించి మరొకరు పట్టించుకోకుండా ఎవరి స్థితిలో వారే ఉన్నారనే భావాన్ని తెలియజేసే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడతారు.

19. అరుమూరగు : ఏది ఏమైనా లేదా ఎట్టి పరిస్థితులలోను అనే అర్థాన్ని తెలియజేసే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడతారు.

20. మూణ్ణాళ్ళముచ్చట : చేతికందిన శుభఫలితాలు కొద్దికాలంలోనే ముగిసిపోయిన సందర్భంలో ఈ జాతీయాన్ని వాడతారు.

MARCH : 2013